# తపస్సుకి పునాది - బేహద్‌వైరాగ్యం .... 13-12-90

## అవ్యక్త బాప్‌దాదా తన యొక్క తపస్వీమూర్తి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా స్నేహి పిల్లలందరినీ స్నేహ పుష్పాలను అర్పిస్తున్నట్లు చూస్తున్నారు. దేశవిదేశాలలో పిల్లలందరి మనస్సుల నుండి స్నేహపుష్పాల వర్షాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లలందరి మనస్సు యొక్క ఒకే పాట లేదా గీతాన్ని వింటున్నారు. ఆ ఒకే పాట - 'నా బాబా' నలువైపుల బాబాని కలుసుకోవాలనే శుభాశల దీపాలు వెలుగుతూ ఉన్నాయి. ఈ దివ్యదృశ్యాన్ని మొత్తం కల్పంలో బాప్‌దాదా మరియు పిల్లలు తప్ప మరెవ్వరు చూడలేరు. ఈ అమూల్య స్నేహపుష్పాలు ఈ పాత ప్రపంచపు కోహినూరు వజ్రం కంటే అమూల్యమైనవి. మనస్సు యొక్క ఈ పాటను పిల్లలు తప్ప మరెవ్వరు పాడలేరు. ఇటువంటి దీపావళి మరెవ్వరూ జరుపుకోలేరు. బాప్‌దాదా ఎదురుగా పిల్లలందరు ప్రత్యక్షంగా ఉన్నారు. ఈ స్థూలస్థానంలో అయితే అందరు కూర్చోలేరు కానీ బాప్‌దాదా యొక్క హృదయసింహాసనం చాలా విశాలమైనది. అందువలన అందరినీ ప్రత్యక్షరూపంలో చూస్తున్నారు. అందరి ప్రియస్మృతులు మరియు స్నేహంతో నిండిన అధికారంతో చేసే నిందలు కూడా వింటున్నారు మరియు వెనువెంట ప్రతి ఒక బిడ్డకు బదులుగా కోటానుకోట్లరెట్లు ఎక్కువ ప్రియస్మృతులు ఇస్తున్నారు.పిల్లలు అధికారంతో అంటున్నారు - మేమందరం సాకారరూపంలో కలయిక జరుపుకుంటున్నాము అని. బాబా కూడా కోరుకుంటున్నారు, పిల్లలు కూడా కోరుకుంటున్నారు. అయినా కానీ సమయానుసారం బ్రహ్మాబాబా అవ్యక్తఫరిస్తా రూపంలో సాకార స్వరూపం కంటే అనేక రెట్లు తీవ్రవేగంతో సేవ చేస్తూ పిల్లలను తన సమానంగా తయారుచేస్తున్నారు. కేవలం ఒకటి, రెండు సంవత్సరాలే కాదు, అనేక సంవత్సరాలు అవ్యక్త కలయిక, అవ్యక్తరూపంలో సేవ యొక్క అనుభవం చేయించారు మరియు చేయిస్తూ ఉన్నారు కూడా! బ్రహ్మాబాబా అవ్యక్తం అయినా కానీ వ్యక్తంలో ఎందుకు పాత్ర అభినయించారు? సమానంగా తయారుచేయడానికి. బ్రహ్మాబాబా అవ్యక్త నుండి వ్యక్తంలోకి వచ్చారు కనుక దానికి బదులుగా పిల్లలు ఏమి చేయాలి? వ్యక్తం నుండి అవ్యక్తం అవ్వాలి. సమయానుసారం ఇప్పుడు అవ్యక్త కలయిక, అవ్యక్తరూపం ద్వారా సేవ చాలా అవసరం. అందువలనే సమయానుసారం బాప్‌దాదా అవ్యక్త కలయిక యొక్క అనుభూతి గురించి సైగ చేస్తూ ఉన్నారు. దీని కొరకు తపస్యా సంవత్సరం కూడా జరుపుకుంటున్నారు కదా! బాప్‌దాదాకి సంతోషంగా ఉంది - ఎక్కువమంది పిల్లలకు ఉత్సాహ, ఉల్లాసాలు మంచిగా ఉన్నాయి. కొద్దిమంది మాత్రం ప్రోగ్రామ్ అనుసరించి చేయాల్సిందే అని అనుకుంటున్నారు. 1. ప్రోగ్రామ్ అనుసరించి చేయటం, 2. మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో చేయటం. నేను దేనిలో ఉన్నాను? అని ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి. సమయం యొక్క పరిస్థితులు అనుసరించి, స్వ ఉన్నతి కొరకు, సేవలో తీవ్రవేగం కొరకు, బాప్‌దాదా యొక్క స్నేహానికి బదులు ఇచ్చేటందుకు ఇప్పుడు తపస్సు చాలా అవసరం. ప్రేమించడం చాలా సహజం మరియు అందరు ప్రేమిస్తారు, బాబాకి ఇది కూడా తెలుసు కానీ ప్రేమకు ఫలితంగా బాప్‌దాదా సమానంగా అవ్వాలి. ఈ సమయంలో బాప్‌దాదా ఇది చూడాలనుకుంటున్నారు. దీనిలో కొద్దిమందిలో కొద్దిమందే వస్తున్నారు. కోరిక అందరికీ ఉంది కానీ కోరుకునేవారు మరియు చేసేవారు - వీటి సంఖ్యలో తేడా ఉంది. ఎందుకంటే తపస్సుకి పునా

Created by Universal Document Converter

మరియు సహజ పునాది - బేహద్‌వైరాగ్యం. బేహద్‌వైరాగ్యం అంటే నలువైపుల ఉన్న హద్దులను వదిలేయాలి. ఎందుకంటే హద్దులను తోడుగా చేసేసుకున్నారు. సమయప్రమాణంగా ప్రియంగా అయ్యారు కానీ సమయప్రమాణంగా, శ్రీమతానుసారం, నిమిత్తమైన ఆత్మల సైగ ప్రమాణంగా సెకనులో బుద్ధిని ప్రియం నుండి మరలా అతీతం అయిపోవాలి, కానీ అలా అవ్వటంలేదు. ఎంత తొందరగా ప్రియంగా అవుతున్నారో అంత తొందరగా అతీతం అవ్వలేకపోతున్నారు. ప్రియంగా అవ్వటంలో తెలివైనవారు కానీ అతీతంగా అవ్వటంలో ధైర్యం కావాలి అని అనుకుంటున్నారు. అతీతం అవ్వటమే హద్దులను వదలడం, హద్దులను వదలడమే బేహద్‌వైరాగ్యవృత్తి. హద్దులను తోడుగా చేసుకుని పట్టుకోవటం వస్తుంది కానీ వదలటంలో ఏం చేస్తున్నారు? పెద్ద ప్రశ్నార్ధకం పెట్టేస్తున్నారు. సేవకి ఇన్‌చార్జ్ అవ్వటం చాలా బాగా వస్తుంది కానీ ఇన్‌చార్జ్‌తో పాటు స్వయం యొక్క మరియు ఇతరుల యొక్క బ్యాటరీ చార్జ్ చేసుకోవటం కష్టం అనిపిస్తుంది. అందువలన వర్తమాన సమయంలో తపస్సు ద్వారా బేహద్‌వైరాగ్యవృత్తి చాలా అవసరం.

తపస్సు యొక్క సఫలతకు విశేష ఆధారం లేదా సహజసాధనం - ఒక మాట యొక్క పాఠాన్ని పక్కా చేసుకోండి. రెండు, మూడు వ్రాయటం కష్టంగా ఉంటుంది, కానీ ఒకటి వ్రాయటం చాలా సహజం. తపస్సు అనగా ఒకని వారిగా అవ్వటం. దీనినే బాప్‌దాదా ఏక్‌నామి అని అంటారు. తపస్సు అంటే మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేయటం, తపస్సు అంటే ఏకాంత ప్రియులుగా ఉండటం, తపస్సు అంటే స్థితిని ఏకీరసంగా ఉంచుకోవటం, తపస్సు అంటే ప్రాప్తించిన సర్వ ఖజానాలను వ్యర్ధం నుండి రక్షించాలి, అంటే ఎకానమిగా (పొదుపు) నడుచుకోవాలి. కనుక ఒకటి అనే పాఠం పక్కా అయ్యింది కదా - ఒకటి యొక్క పాఠం కష్టమా లేక సహజమా? అవ్వటానికి సహజమే, కానీ.... అని ఇలాంటి భాష మాట్లాడటంలేదు కదా!

చాలా చాలా భాగ్యవంతులు. అనేక రకాలైన శ్రమల నుండి విముక్తులయ్యారు. ప్రపంచం వారి చేత అయితే సమయం చేయిస్తుంది మరియు సమయానికి గత్యంతరం లేక చేస్తారు. పిల్లలను బాబా సమయానికి ముందుగానే తయారుచేస్తున్నారు మరియు బాబాపై ప్రేమతో చేస్తున్నారు. ఒకవేళ ప్రేమతో చేయకుండా, కొద్దిగానే చేస్తే ఏమౌతుంది? గత్యంతరం లేక చేయవలసే వస్తుంది. బేహద్‌వైరాగ్యాన్ని ధారణ చేయవలసే ఉంటుంది కానీ గత్యంతరం లేక చేస్తే ఫలం లభించదు. ప్రేమకు ప్రత్యక్షఫలం మరియు భవిష్యఫలం తయారవుతుంది మరియు గత్యంతరం లేక చేసేవారు ఎక్కడోఅక్కడి నుండి క్రాస్ చేయవలసి ఉంటుంది.

క్రాస్ చేయటం కూడా  కనుక ఏది ఇష్టం? ప్రేమతో చేస్తారు. బాప్‌దాదా మరెప్పుడైనా హద్దులు యొక్క జాబితా చెప్తారు. తెలుసుకోవటంలో అయితే తెలివైనవారే, రివైజ్ చేయిస్తారు. ఎందుకంటే బాప్‌దాదా అయితే పిల్లల యొక్క ప్రతి రోజు యొక్క దినచర్య ఎప్పుడు కావాలంటే అప్పుడు చూడగలరు. మొత్తం రోజంతా ఒక్కొక్కరినీ చూసే వ్యాపారం చేయరు. సాకార బ్రహ్మాబాబాని చూసారు కదా - ఆయన దృష్టి స్వతహాగానే ఎక్కడ పడేది? మీ ఉత్తరాలైనా, మీ లెక్కలఖాతా అయినా, ఏదైనా నడవడిక గురించి అయినా, 8 పేజీల ఉత్తరం వ్రాసినా కానీ బాబా యొక్క దృష్టి ఎక్కడ పడేది? ఎక్కడ సలహా ఇవ్వాలో అక్కడ తప్పక దృష్టి పడేది. బాప్‌దాదా అందరినీ చూస్తారు మరియు చూడరు కూడా, బాప్‌దాదాకి అన్నీ తెలుసు మరియు తెలియవు కూడా అంటే అవసరం కానివి చూడరు, తెలుసుకోరు. ఆటలు అయితే చాలా మంచివి చూస్తున్నారు, వాటి గురించి

Created by Universal Document Converter

మరోసారి ఎప్పుడైనా చెప్తాను. మంచిది. తపస్సు చేయటం, బేహద్‌వైరాగ్యవృత్తిలో ఉండటం సహజమే కదా! హద్దులను వదలటం కష్టమా? కానీ తయారవ్వవలసింది కూడా మీరే. కల్పకల్పం ప్రాప్తికి అధికారిగా అయ్యారు మరియు తప్పక అవుతారు కూడా. మంచిది. ఈ సంవత్సరం కల్పపూర్వపు వారు, అనేక కల్పాల పాతవారు, మరియు ఈ కల్పంలో క్రొత్తవారు అయిన పిల్లలకు అవకాశం లభించింది. అవకాశం లభించినందుకు సంతోషంగా ఉంది కదా? ఎక్కువమంది క్రొత్తవారు, టీచర్స్ పాతవారు. కనుక టీచర్ ఏమి చేస్తారు? వైరాగ్యవృత్తిని ధారణ చేస్తారు కదా? హద్దులను వదిలేస్తారా? లేదా ఆ సమయంలో చేయాలనుకుంటున్నాము కానీ ఎలా చేయము అంటారా? చేసి చూపించేవారా లేక చెప్పేవారా? నలువైపుల నుండి పిల్లలు ఎవరైతే వచ్చారో వారందరినీ బాప్‌దాదా సాకారరూపంలో చూసి హర్షిస్తున్నారు. ధైర్యం పెట్టుకున్నారు మరియు బాబా సహాయం సదా ఉండనే ఉంటుంది. అందువలన సదా ధైర్యం ద్వారా సహాయాన్ని అనుభవం చేసుకుంటూ సహజంగా ఎగురుతూ వెళ్ళండి. బాబా సహాయం చేస్తారు కానీ తీసుకునేవారు తీసుకోవాలి. దాత అయితే ఇస్తున్నారు కానీ తీసుకునేవారు శక్తిననుసరించి తయారవుతున్నారు. శక్తిననుసరించి తీసుకునేవారిగా కాకూడదు., సదా సర్వశక్తివంతులుగా అవ్వాలి. అప్పుడు వెనుక వచ్చినవారు కూడా ముందు నెంబర్ తీసేసుకుంటారు. అర్థమైందా! సర్వశక్తుల అధికారాన్ని పూర్తిగా పొందండి.

**నలువైపుల ఉన్న సర్వస్నేహి ఆత్మలకు, సదా బాబా యొక్క ప్రేమకు బదులు ఇచ్చేవారికి, అనన్య ఆత్మలకు, సదా తపస్వీమూర్తి స్థితిలో స్థితులయ్యే వారికి, బాబాకి సమీప ఆత్మలకు, సదా బాబా సమానంగా అయ్యే లక్ష్యాన్ని లక్షణ రూపంలోకి తీసుకువచ్చేవారికి, దేశవిదేశాల పిల్లలందరికీ మనోభిరాముడైన బాబా యొక్క మనస్పూర్వక లేదా ప్రాణప్రదమైన, దయ లేదా ప్రేమతో కూడిన ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తపస్సే పెద్ద సమారోహం, తపస్సు అంటే బాబాతో మజా జరుపుకోవటం .... 31-12-90

సదా మజాలో ఉండే భాగ్యవంతులైన పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు –

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న క్రొత్త జ్ఞానం ద్వారా ప్రతి సమయం క్రొత్త జీవితం, క్రొత్త వృత్తి, క్రొత్త దృష్టి, క్రొత్త సృష్టి యొక్క అనుభవం చేసుకునే పిల్లలకు ప్రేమపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ సమయంలో నలువైపుల ఉన్న పిల్లలందరు తమ మనస్సు రూపి దూరదర్శిని ద్వారా వర్తమాన సమయం యొక్క దివ్యదృశ్యాన్ని చూస్తున్నారు. అందరికీ ఒకే సంకల్పం – దూరంగా ఉంటూ సమీపంగా ఉండాలి అని. బాప్‌దాదా కూడా పిల్లలందరినీ చూస్తున్నారు. అందరి క్రొత్త ఉత్సాహఉల్లాసాల యొక్క, మనస్సు యొక్క శుభాకాంక్షల పాటను వింటున్నారు. స్నేహంతో నిండిన అందరి వెరైటీ పాటలు చాలా బావున్నాయి. అందువలన అందరికీ వెనువెంటనే బదులు లేదా జవాబు ఇస్తున్నారు. క్రొత్త సంవత్సరం యొక్క, క్రొత్త ఉత్సాహఉల్లాసాల యొక్క, ప్రతి సమయం మీలో దివ్యతను తీసుకురావాలని సదాకాలిక శుభాకాంక్షలు. కేవలం ఈరోజు

Created by Universal Document Converter